ఇదేలే తరతరాల చరితం జ్వలించే జీవితాల కధనం ||2||

పగేమో ప్రాణమయ్యేనా ప్రేమలే దూరమయ్యేనా

నిరాశే నింగికెగసేనా ఆశలే రాలిపోయేనా

ఇదేలే తరతరాల చరితం జ్వలించే జీవితాల కధనం

ఒడిలో పెరిగిన చిన్నారిని ఎరగా చేసినదా ద్వేషము కధ మారదా ఈ బలి ఆగదా

మనిషే పశువుగా మారితే కసిగా శిశువుని కుమ్మితే ||2||

అభమో శుభమో ఎరుగని వలపులు ఓడిపోయేనా || ఇదేలే ||

విరిసి విరియని పూదోటలో రగిలే మంటలు చల్లారవా ఆర్పేదెలా.. ఓదార్చేదెలా..

నీరే నిప్పుగ మారితే వెలుగే చీకటి రువ్వితే ||2||

పొగలో సెగలో మమతల పూవులు కాలిపోయేనా || ఇదేలే ||

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy